క్లుప్తంగా

టీపీసీసీ అధ్యక్షుడికి వినతి



పెర్కిట్: రాష్ట్ర ప్రభుత్వం ఇద్దరి పిల్లల నిబంధన చట్టాన్ని ఎత్తివేసి ఎక్కువ సంతానం కలిగిన వారికి స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పించాలని నాయకులు శనివారం హైదరాబాద్‌లో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో 1995 ఇద్దరి పిల్లల నిబంధన చట్టం రద్దు కమిటీ అధ్యక్షుడు గాంధీ నాయక్, ఇట్టెడి లింగారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, సదానందం, రమేశ్ నాయక్, కిరణ్ పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

నందిపేట్: మండల కేంద్రంలో స్థానికుడు సిలిండర్ లింగం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన క్యాలెండర్‌ను ఆర్మూర్ మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ వివేకానందరెడ్డి శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో రవాణ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

మైక్‌సెట్ వితరణ

కమ్మర్‌పల్లి: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలకు గ్రామానికి చెందిన దాకూరి ఉదయ్ రూ. 10 వేలు విలువ చేసే మైక్‌సెట్‌ను వితరణ చేశారు. శనివారం పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశంలో హెచ్‌ఎం సున్నం శ్రీనివాస్‌కు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గుజ్జేటి రవీందర్, సుజాత, నల్ల గణేశ్‌గుప్తా, గంగాధర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు టై, బెల్టుల వితరణ



బాల్కొండ: ముప్కాల్ మండలం రెంజర్ల గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు దాత వీడీసీ సభ్యుడు రిక్కల రాజారెడ్డి టై, బెల్ట్‌లను శనివారం అందజేశారు. రాజారెడ్డిని ఎంఈవో జక్కుల రవి అభినందించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్పోర్ట్స్ దుస్తుల పంపిణీ

నందిపేట్: మండలంలోని లక్కంపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు శనివారం స్పోర్ట్స్ దుస్తులను పంపిణీ చేశారు. గ్రామస్తుడైన బొల్లపల్లి సంతోష్‌గౌడ్ తన సొంత ఖర్చులతో 50 మంది ప్రైమరీ పాఠశాల విద్యార్థులకు దుస్తులతో బూట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెడ్మాస్టర్ లాలయ్య, కిషన్, ధనుంజయరెడ్డి, భూషణ్, వీడీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రాణంపల్లిలో వైద్య శిబిరం

రుద్రూర్: మండలంలోని రాణంపల్లిలో ధాత్రి శ్రీ ఫౌండేషన్, రుద్రూర్ లలిత హాస్పిటల్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామస్తులకు బీపీ, షుగర్ పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గాండ్ల మధు, గంగారాం పటేల్, సంగయ్య, ప్రభాకర్, సాయికిరణ్ తదితరులు ఉన్నారు.

పలువురికి సన్మానం



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని జిరాయత్‌నగర్ హనుమాన్ మందిరం ఆలయ కమిటీ సభ్యులు శుక్రవారం రాత్రి రాష్ట్ర జానపద కళాకారుడు చౌక లింగం, పుడమి రత్న విశిష్ట సేవా అవార్డు అందుకున్న పట్వారి తులసి కుమార్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు శేఖర్, నూకల శేఖర్, అంబాల శ్రీనివాస్, భాస్కర్, గంగమోహన్ చక్రు, కోలు దత్తాద్రి, వందన, లక్ష్మీనారాయణ, గుద్దేటి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అన్నదానం

పెర్కిట్: మామిడిపల్లిలో ఉన్న తపస్వీ స్వచ్ఛంద సంస్థలోని విద్యార్థులకు గ్రామానికి చెందిన వడ్ల రాజమణి కుటుంబ సభ్యులు శనివారం అన్నదానం చేశారు. కార్యక్రమంలో తిరుపతి, శ్రీనివాస్, దిలీప్ కుమార్, శారద, కవిత, ప్రదీప్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీపీఎం సభలకు తరలిన నాయకులు

బోధన్: సంగారెడ్డి పట్టణ కేంద్రంలో శనివారం నుంచి ఈ నెల 27 వరకు నిర్వహిస్తున్న సీపీఎం రాష్ట్ర మహాసభలకు పార్టీ డివిజన్ ప్రతినిధులు వాహనాల్లో తరలి వెళ్లారు. పార్టీ జిల్లా సీనియర్ నాయకుడు గంగాధరప్పా మాట్లాడుతూ.. సభల్లో ప్రజాసమస్యల పరిష్కారం, పార్టీ భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణపై చర్చ ఉంటుందని తెలిపారు. సభకు వెళ్లిన వారిలో నాయకులు జెంబిశెట్టి శంకర్ గౌడ్, సభ్యులు ఏశాల గంగాధర్, జంగం గంగాధర్, సాయిలు, మీనా తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వజ్రాయుధం

- జాతీయ ఓటరు దినోత్సవ కార్యక్రమాల్లో అధికారులు
- గ్రామాల్లో విద్యార్థుల ర్యాలీలు



పెర్కిట్‌లో విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న హెచ్‌ఎం శ్రీనివాస్



బోధన్‌లో విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేస్తున్న సబ్‌కలెక్టర్ వికాస్ మహతో



ముప్కాల్‌లో ప్రతిజ్ఞ చేస్తున్న కేజీబీవీ విద్యార్థులు

సాక్షి నెట్‌వర్క్: సమాజంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని పలువురు అధికారులు అన్నారు. ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో శనివారం జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల, కళాశాల విద్యార్థులు ర్యాలీలు నిర్వహించారు. ప్రధాన కూడళ్ల వద్ద మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థులతో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందాలని అధికారులు సూచించారు. పలుచోట్ల నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. బోధన్‌లో నిర్వహించిన ఓటరు దినోత్సవ కార్యక్రమాన్ని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో ప్రారంభించారు. అంబేడ్కర్ చౌరస్తాలో అధికారులు, విద్యార్థులతో కలిసి ఓటరు ప్రతిజ్ఞ చేశారు. ఆర్మూర్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నెల్‌దేవి లావణ్య అధికారులు, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమాల్లో అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



ఆర్మూర్‌లో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



రుద్రూర్‌లో..



వేల్పూర్‌లో..



డొంకేశ్వర్‌లో..



సాలూర తహసీల్ కార్యాలయంలో..



రెంజల్‌లో..



కమ్మర్‌పల్లిలో..



నందిపేట్: అయిలాపూర్‌లో..

రేవంత్‌రెడ్డిది ఎగవేతల ప్రభుత్వం

- బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి



బుస్సాపూర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి



పీర్‌చంద్ కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న నిరంజన్‌రెడ్డి, నాయకులు

బాల్కొండ: సీఎం రేవంత్‌రెడ్డిది ఎగవేతల ప్రభుత్వమని, ఆరు గ్యారంటీలతో పాటు ఇచ్చిన హామీలను ఎగవేస్తోందని బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి మండిపడ్డారు. శనివారం మెండోరా మండలం బుస్సాపూర్‌లో రైతు అధ్యయన కమిటీ రైతులతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర సీఎం పేరు ఎనుముల రేవంత్‌రెడ్డి కాదు ఎగవేతల రేవంత్‌రెడ్డి అంటు మండిపడ్డారు. జిల్లాలో రెండు లక్షల మూడు వేల మంది అప్పులు తీసుకుంటే అందులో లక్షఒక్క వేయి మందికి మాత్రమే రుణ మాఫీ జరిగిందన్నారు. బాల్కొండ నియోజకవర్గంలో 51 వేల మంది రుణం తీసుకుంటే 20 వేల మందికి మాత్రమే రుణమాఫీ జరిగిందన్నారు. మిగిలిన రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతు వ్యతిరేక విధానాలతో రైతులపై కాల్పులు జరిపించిన గురువు చంద్రబాబు బాటలోనే సీఎం రేవంత్‌రెడ్డి నడుస్తున్నారని మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. ఎద్దు ఏడ్చిన ఎవుసం, రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదన్నారు. రైతుల కోసం మళ్లీ గజ్జ కడతానన్నారు.

రైతు కుటుంబానికి ఆర్థికసాయం

నవీపేట్ మండలం మట్టయ్యఫారం తండాకు చెందిన కేతావత్ పీర్‌చంద్ అనే రైతు అప్పుల బాధతో గత నెల 15న ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న బీఆర్‌ఎస్ నాయకులు కేసీఆర్‌కు తెలుపడంతో పార్టీ తరపున రూ. లక్ష ఆర్థికసాయం ప్రకటించారు. ఆ నగదును బుస్సాపూర్‌లో రైతు అధ్యయన కమిటీ చైర్మన్ నిరంజన్‌రెడ్డి చేతుల మీదుగా మృతుడి భార్య కళావతికి అందజేశారు. గత ఏడాది కాలంలో ఆత్మహత్యలు చేసుకున్న రైతుల ఆత్మలు శాంతించాలని కమిటీ సభ్యులు మౌనం పాటించారు. బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యతోనే ఉన్నత శిఖరాలు



మాట్లాడుతున్న సీనియర్ సివిల్‌జడ్జి నసీమ్‌సుల్తానా

ఆర్మూర్‌టౌన్: విద్యార్థులు కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని సీనియర్ సివిల్‌జడ్జి నసీమ్ సుల్తానా అన్నారు. పట్టణంలోని కోర్టు ఆవరణలో లీగల్ అవేర్‌నెస్‌తో పాటు రోటరి క్లబ్ ఆఫ్ ఆర్మూర్ ఆధ్వర్యంలో వివిధ పాఠశాల విద్యార్థులకు బ్యాగుల వితరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి జడ్జి హాజరై మాట్లాడారు. పరీక్షల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏసీపీ వెంకటేశ్వర్‌రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తెడ్డు నర్సయ్య, శంకర్, అరుణ్, రజినిశ్ కిరాడ్, ఆనంద్, న్యాయవాదులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లేగ దూడపై చిరుత దాడి

వర్ని: మండలంలోని సిద్ధాపూర్ గ్రామ శివారులో పాత చెరువు కట్ట వద్ద లేగ దూడపై చిరుత దాడి చేసింది. గాయపడిన లేగ దూడకు చికిత్స అందిస్తున్నట్లు బాధితుడు బర్దావల్ హీరు తెలిపారు. చిరుత సంచారం నేపథ్యంలో ప్రజలను, రైతులను అప్రమత్తం చేయాలని గ్రామస్తులు అటవీశాఖ అధికారులను కోరుతున్నారు.

ఇద్దరి బైండోవర్

ఆర్మూర్‌టౌన్: గంజాయి వినియోగిస్తున్న పట్టణంలోని ఇద్దరిని తహసీల్దార్ గజానాన్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్‌హెచ్‌వో సత్యనారాయణగౌడ్ శనివారం తెలిపారు. గంజాయి వినియోగాన్ని అరికట్టేందుకు 128 బీఎన్‌ఎస్‌ఎస్ కింద కేసులు నమోదు చేసి బైండోవర్ చేశామన్నారు.

ముగిసిన క్రీడా పోటీలు

బోధన్: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇండోర్ క్రీడా పోటీలు శనివారం ముగిశాయని అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. క్యారం, చెస్, షటిల్, మహిళలకు టెన్నికాయిట్, ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు ఆదివారం బహుమతులు అందజేస్తామని అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పోశెట్టి, కోటేశ్వర్‌రావు, ప్రతినిధులు అన్నారు.

రాజ్యాంగంపై అవగాహన ఉండాలి

ఆర్మూర్‌టౌన్/ మాక్లూర్: భారత రాజ్యాంగంపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంతోష్ అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని సాయి ఒకేషనల్ జూనియర్ కళాశాలలో భారతీయ జనతా యువ మోర్చా ఆధ్వర్యంలో సంవిధాన్ గౌరవ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ అంబేడ్కర్ అడుగుజాడల్లో నడవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు పిల్లి శ్రీకాంత్, మందుల బాలు, కలిగోట ప్రశాంత్, ఉదయ్‌గౌడ్, బాషెట్టి రాజ్‌కుమార్, పెద్దోళ్ల భరత్ తదితరులు పాల్గొన్నారు. మాక్లూర్ మండలంలోని ముల్లంగి(బి), బొంకన్‌పల్లి గ్రామాల్లో సంవిధాన్ గౌరవ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాల్లో నాయకులు మదారి మమత, గంగోనే సంతోష్, అనిల్ కులకర్ణి, ధర్మపతి, రాజేందర్‌రెడ్డి, మదారి రాజేశ్వర్, ముప్పా గంగారెడ్డి, దేదావత్ రమేశ్‌నాయక్, రాథోడ్ రాజశేఖర్, భోజన్న, సంగి గంగాధర్, బి రాజేశ్వర్, ఒడ్డెన్న, సంజీవ్, కారం సంతోష్, సుంకరి సాయిలు, బి సురేశ్, హన్మాగౌడ్, తిరుమల నరేశ్‌గౌడ్, అర్జున్‌సింగ్, శ్రావణ్‌కుమార్, నర్సింగ్‌రావు కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆర్మూర్‌లో మాట్లాడుతున్న సంతోష్

మొక్కలు నాటి సంరక్షించాలి



మాట్లాడుతున్న ఎంఈవో నరేందర్



డొంకేశ్వర్‌లో..

పెర్కిట్: విద్యార్థులు తమ ప్రతి పుట్టిన రోజున ఒక మొక్క నాటి సంరక్షించాలని ఆలూర్ ఎంఈవో మేస నరేందర్ అన్నారు. ఆలూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం పాఠశాల విద్యాశాఖ, కౌన్సిల్ ఫర్ గ్రీన్ రివల్యూషన్ ఆధ్వర్యంలో యంగ్ ఎర్త్ లీడర్స్ అనే కార్యక్రమం నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులు భాగస్వాములు కావాలని ఎంఈవో సూచించారు. కార్యక్రమంలో సీజీఆర్ ప్రతినిధులు అనుదీప్, జ్ఞానేశ్వర్, నగేశ్, శంకర్, పీఆర్టీయూ నాయకులు అశ్ఫక్ అహ్మద్, పీడీ రాజేశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డొంకేశ్వర్‌లో..

డొంకేశ్వర్: మండల కేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో 'స్కూల్ ఎర్త్ క్లబ్-యంగ్ ఎర్త్ లీడర్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రకృతిని కాపాడుకోవడం మనందరి బాధ్యత అని హెచ్‌ఎం సురేశ్ కుమార్ అన్నారు. అనంతరం సీజీఆర్ బృందం తరగతికి ఇద్దరు విద్యార్థుల చొప్పున స్కూల్ ఎర్త్ క్లబ్‌గా ఎన్నుకొని కమిటీలు వేశారు. ఉపాధ్యాయులు అనుదీప్, నగేశ్, శంకరయ్య, సాయిలు ఉన్నారు.

నందిపేట్‌లో..

నందిపేట్: మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో సీజీఆర్ ఆధ్వర్యంలో 'స్కూల్ ఎర్త్ క్లబ్-యంగ్ ఎర్త్ లీడర్' కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఎనిమిది మంది విద్యార్థులను ఎర్త్ లీడర్లుగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం మంజుల, ఎర్త్ క్లబ్ మెంటర్ నాంచారి శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



కమ్మర్‌పల్లి: మండలంలోని కమ్మర్‌పల్లి, నాగాపూర్‌లో ఇటీవల మృతి చెందిన నరేశ్, నర్సయ్య కుటుంబాలను ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి శనివారం పరామర్శించారు. బాధిత కుటుంబాలకు రూ. 10 వేలు చొప్పున ఆర్థికసాయం అందజేశారు. ఎమ్మెల్యే వెంట పార్టీ నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.

దత్తాపూర్‌లో క్రీడా పోటీలు

డొంకేశ్వర్: మండలంలోని దత్తాపూర్‌లో నిర్వహిస్తున్న క్రీడల పోటీలు శనివారం ముగిశాయి. యువకులకు, పిల్లలకు బ్యాడ్మింటన్, వాలీబాల్, క్రికెట్ పోటీలు నిర్వహించగా ఇరవైకి పైగా టీములు పాల్గొన్నాయి. పోటీల్లో గెలుపొందిన వారికి గ్రామానికి చెందిన పాల్కం గంగాధర్ బహుమతులు అందజేసి అభినందించారు. నిర్వాహకులు శ్రీకాంత్, ప్రవీణ్, మాజీ ఉప సర్పంచ్ దిలీప్ పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

- బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

నవీపేట: మహిళలు ఆర్థికంగా ఎదగాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో మ్యాక్స్ సొసైటీ ఇంటి దీపం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్‌ను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మగవారికి దీటుగా మహిళలు ముందుకొచ్చి పెట్రోల్ బంక్‌ను నిర్వహించడం అభినందనీయమన్నారు. విజయ డెయిరీ ఉత్పత్తులను మ్యాక్స్ ఆధ్వర్యంలో విక్రయించాలని సూచించారు. అనంతరం మండలంలోని జన్నెపల్లి మాటు కాలువను పరిశీలించారు. పలు గ్రామాల బాధితులకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేశారు. ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజారెడ్డి, నిజామాబాద్ ఏసీపీ రాజావెంకటరెడ్డి, రాంచందర్, శ్రీనివాస్‌గౌడ్, గోవర్ధన్‌రెడ్డి, సాయారెడ్డి, భగవాన్, ప్రసన్న, ప్రవీణ్, మోహన్, వసంత్, మ్యాక్స్ సొసైటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్‌ను అన్నింటా అభివృద్ధి చేశాం

- మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నెల్‌దేవి లావణ్య
- 34 అంశాలపై ఏకగ్రీవ తీర్మానం



సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య

ఆర్మూర్‌టౌన్: పది నెలల పదవి కాలంలో ఆర్మూర్‌ను అన్నింటా అభివృద్ధి చేశామని మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నెల్‌దేవి లావణ్య అన్నారు. ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయంలో శనివారం సర్వసభ్య సమావేశాన్ని చైర్‌పర్సన్ లావణ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా 34 ఏజెండా అంశాలపై కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. కౌన్సిలర్లు, అధికారుల సహాయంతో ఈ పదినెలల కాలం పదవిని విజయవంతంగా మున్సిపల్‌ను నడిపించామన్నారు. సమావేశంలో వైస్ చైర్మన్ షేక్ మున్ను, కమిషనర్ రాజు, కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల నిరసన

మున్సిపల్ సమావేశం అనంతరం బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జీవీ నరసింహారెడ్డి సమావేశంలో ఎజెండా కాపీని చింపివేసి నిరసన తెలిపారు. చెత్త బండ్లు, బోరు మోటార్ల రిపేర్ల పేరుమీద పెట్టిన బిల్లులను అజెండా నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. అక్రమంగా కేటాయించిన 140 ఇంటి నంబర్లను రద్దు చేస్తే ఏ అధికారి మీద చర్యలు తీసుకున్నారో చెప్పాలన్నారు. ఆయన వెంట బీజేపీ కౌన్సిలర్లు ఉన్నారు.

అందరి సహకారంతో అభివృద్ధి చేశాం

- బోధన్ మున్సిపల్ చైర్‌పర్సన్ పద్మాశరత్‌రెడ్డి



చైర్ పర్సన్‌ను సన్మానిస్తున్న అధికారులు, కౌన్సిలర్లు

బోధన్‌టౌన్: బోధన్ పట్టణాన్ని అందరి సహకారంతో అభివృద్ధి చేశామని మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మాశరత్‌రెడ్డి అన్నారు. మున్సిపల్ కౌన్సిల్ వీడ్కోలు సమావేశం శనివారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తమ పదవీ కాలంలో ప్రజలకు అందుబాటులో ఉంటు వారి సమస్య పరిష్కారానికి కృషి చేసినట్లు తెలిపారు. పట్టణ అభివృద్ధికి అధిక నిధులు వెచ్చించి అభివృద్ధి చేశామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలు అమలు అవతాయని ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. అనంతరం కౌన్సిలర్లు, అధికారులు చైర్‌పర్సన్‌ను సన్మానించారు. సమావేశంలో ఏసీపీ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ వెంకటనారాయణ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మత్తుపదార్థాలకు బానిస కావొద్దు



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎస్సై అనిల్‌రెడ్డి

కమ్మర్‌పల్లి: విద్యార్థులు మత్తుపదార్థాలకు బానిసై బంగారం లాంటి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఎస్సై అనిల్‌రెడ్డి సూచించారు. మండలంలోని కోనసముందర్ ప్రభుత్వ పాఠశాలలో శనివారం నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశంలో ఎస్సై పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ఎదుగుతున్న క్రమంలో మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. మహిళల రక్షణ కోసం ప్రభుత్వం షీ టీమ్స్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉన్నత చదువుల నిమిత్తం నిజామాబాద్, హైదరాబాద్‌లో ఉంటున్న విద్యార్థినులు తమ మొబైల్‌లో టీ సేఫ్ యాప్‌ను డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. అనంతరం టీ సేఫ్ యాప్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఏపీఎం కుంట గంగాధర్, హెచ్‌ఎం మధుపాల్, నస్రీన్ తదితరులు పాల్గొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

- స్క్రీన్-1 – స్కైయ్ ఫోర్స్(హిందీ)-12.25 6.30, గేమ్ ఛేంజర్(తెలుగు)-3.10, పుష్ప-2(తెలుగు)-9.15
- స్క్రీన్-2 – సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు) - 10.00, 1.00, 4.00, 7.00,10.00
- స్క్రీన్-3– డాకు మహారాజు (తెలుగు)- 10.15, 10.10, హత్య(తెలుగు)-1.20, ఐ డెంటిటీ(తెలుగు)-4.25, గాంధీ తాత చెట్టు (తెలుగు)-7.40
- స్క్రీన్-4 సంక్రాంతికి వస్తున్నాం - 12.00, 3.00, 6.00, 9.00

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

- స్క్రీన్-1 సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు) - 11.00, 1.30, 4.30, 7.20, 10.00
- స్క్రీన్-2 ఐడెంటిటీ(తెలుగు)-10.40, డాకు మహారాజు (తెలుగు)-4.30 10.20, గేమ్ ఛేంజర్(తెలుగు)-7.20
- స్క్రీన్-3 స్కైయ్ ఫోర్స్(హిందీ)- 11.00, 1.35, 7.30, 10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

- స్క్రీన్-1 సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు) - 10.00, 1.00, 4.00, 7.00, 10.00
- స్క్రీన్-2 స్కైయ్ ఫోర్స్(హిందీ)-10.50, 1.35, 7.25, 10.10, డాకు మహారాజు (తెలుగు)- 4.20
- స్క్రీన్-3 తొలిమనసు(తెలుగు)-11.05, గాంధీ తాత చెట్టు(తెలుగు)-2.10 8.00, గేమ్ ఛేంజర్(తెలుగు)- 4.40, హత్య (తెలుగు)-10.30
- స్క్రీన్-4 డియర్ కృష్ణ(తెలుగు)-11.00 ఐడెంటిటీ (తెలుగు)-1.45 హాంగ్‌కాంగ్ వారియర్స్(తెలుగు)-5.00 డాకు మహారాజు(తెలుగు)-7.20 పుష్ప-02(తెలుగు)-10.25

లలితామహల్	గేమ్ ఛేంజర్ (తెలుగు)
దేవి	డాకు మహారాజు (తెలుగు)
నటరాజ్	స్కైయ్ ఫోర్స్(హిందీ)
విజయ్	సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	82,400	వెండి(కిలో)	95,700
22 క్యారెట్స్	76,035		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	200
		లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	800